క్లుప్తంగా

ఉత్తమ ప్రిన్సిపాల్‌గా నాగు



మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కేఆర్‌ఆర్‌ ప్రిన్సిపాల్‌ నాగు

కోదాడఅర్బన్‌ : జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా కోదాడలోని కేఆర్‌ఆర్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ ఎం.నాగు ఎంపికయ్యారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సూర్యాపేటలో జరిగిన విద్యా దినోత్సవంలో మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా నాగు ఉత్తమ ప్రిన్సిపాల్‌ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నాగును మంత్రి సత్కరించారు. అలాగే కేఆర్‌ఆర్‌ కళాశాల అధ్యాపకులు ఎం.శ్రీనివాసాచారి, ఎస్‌.నిర్మలాకుమారి, ఎస్‌.రామారావు ఉత్తమ అధ్యాపకులుగా మంత్రిచే అవార్డులు అందుకున్నారు. బుధవారం వారిని కళాశాలలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది అభినందించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగరాజుకు ఉత్తమ అధ్యాపకుడిగా పురస్కారం



పురస్కారం అందుకుంటున్న నాగరాజు

హుజూర్‌నగర్‌ : హుజూర్‌నగర్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథ పాలకుడు పి.నాగరాజుకు జిల్లా ఉత్తమ అధ్యాపకుడిగా ప్రతిభా పురస్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సూర్యాపేటలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌ వెంకట్రావు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నాడు. బుధవారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ ఎం.భీమార్జునరెడ్డి మాట్లాడుతూ నాగరాజు కళాశాలలో న్యాక్‌ సమన్వయకర్తగా విధులు నిర్వహించి, కళాశాలకు న్యాక్‌ బి గ్రేడ్‌ రావడానికి కృషి చేసి, కళాశాల అభివృద్ధికి తోడ్పడినందుకు ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజుకు ప్రిన్సిపాల్‌, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

అయ్యప్ప దేవాలయానికి కుర్చీల బహూకరణ



కుర్చీలు అందజేస్తున్న దాతలు

అనంతగిరి : మండల కేంద్రంలోని హరిహర అయ్యప్ప దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం దాతలు వెంపటి వెంకటేశ్వరరావు, కక్కిరేణి ప్రభాకర్‌లు వంద కుర్చీలను ఆలయ ట్రస్ట్‌ చైర్మన్‌ కొండపల్లి వాసు గురుస్వామికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కక్కిరేణి రామారావు, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్‌, మహాలక్ష్మయ్య గురుస్వామి, కనకయ్య గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేల విరాళం



విరాళం ఇస్తున్న శ్రీనివాస్‌గౌడ్‌

మఠంపల్లి : మండల కేంద్రంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న శ్రీకంఠమహేశ్వర, సురమాంబదేవి స్వాముల ఆలయ నిర్మాణానికి హుజూర్‌నగర్‌ మాజీ మున్సిపల్‌ చైర్మన్‌ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌ రూ.50 వేల విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు వల్లపుదాసు మహేష్‌గౌడ్‌కు స్థానికంగా అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాసాని ఎల్లయ్యగౌడ్‌, వల్లపుదాసు పెదశ్రీనివాస్‌గౌడ్‌, వెంకన్న, తదితరులు ఉన్నారు.

హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలి

చిలుకూరు : తొమ్మిదవ విడత హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలని డీఆర్‌డీఏ అడిషనల్‌ పీడీ హన్సారీ సూచించారు. బుధవారం మండలంలోని దూదియాతండా, సీతారాంపురం గ్రామాల్లోని గ్రామ నర్సరీలను ఆయన పరిశీలించి మాట్లాడారు. నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎండిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలని చెప్పారు. కార్యక్రమంలో టీఏ స్రవంతి, గ్రామ కార్యదర్శులు నవీన్‌, అవినాష్‌, ఫీల్డ్‌ అసిస్టెంట్లు భాగ్యలక్ష్మి, భాస్కర్‌, ఆంజనేయులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

మునగాల : మండలంలోని కొక్కిరేణిలో కీ.శే. బిక్కసాని వీరయ్య, కాంతమ్మ మెమోరియల్‌ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాసరి శ్రీనుత న సోదరుడు దాసరి నరేష్‌ జ్ఞాపకార్థం రూ.6 వేల విలువ గల నోటు పుస్తకాలను స్థానిక సర్పంచ్‌ కామళ్ల బుచ్చమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్‌ విజయ, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, విద్యా వలంటీర్‌ ధనలక్ష్మి, కార్యదర్శి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో ఆలయాలకు పూర్వవైభవం



కోదాడఅర్బన్‌ : శ్రీగుంటి రఘునాథస్వామి ఆలయంలో నృసింహ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ దంపతులు



మఠంపల్లి : మట్టపల్లిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ధర్మకర్తలు, పాలకమండలి సభ్యులు



పాలకవీడు : జాన్‌పహాడ్‌ దర్గాలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, తదితరులు

కోదాడఅర్బన్‌ : తెలంగాణలో దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో ఉన్న శ్రీ గుంటి రఘునాథస్వామి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ లక్ష్మీనృసింహ, సుదర్శన, చండీయాగం నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి యాగంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమైక్య పాలనలో ఆదరణ కోల్పోయిన దేవాలయాలు, ప్రార్థన మందిరాలు స్వరాష్ట్రంలో పూర్వవైభవం సంతరించుకున్నాయన్నారు. ప్రజల్లోనూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఆలయ చైర్మన్‌ గుడుగుంట్ల రంగయ్య, దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్‌ పార్టీ నాయకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ పాలనలోనే దేవాలయాల అభివృద్ధి

నడిగూడెం : బీఆర్‌ఎస్‌ పాలనలోనే దేవాలయాల అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని సిరిపురంలో గల శ్రీరంగనాయకస్వామి ఆలయ ఆవరణలో అలాగే మునగాల మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎర్ర లింగారెడ్డి, ఆర్బీ కొండపల్లి గోపాలకృష్ణ, సర్పంచ్‌లు మొక్క లక్ష్మీవీణ, వీరస్వామి, ఎంపీటీసీ జ్యోతి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, డాక్టర్‌ రవికుమార్‌, సహకార సంఘం చైర్మన్‌ రమేష్‌, భిక్షపతి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని దశదిశలా చాటేలా పుణ్యక్షేత్రాలు : ఎమ్మెల్యే సైదిరెడ్డి

మేళ్లచెరువు : తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని దశదిశలా చాటేలా పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సమైక్య పాలనలో ఆదరణలేక ఉన్న దేవాలయాలు, ప్రార్థన మందిరాలు కేసీఆర్‌ పాలనలో పూర్వవైభవాన్ని పొందాయన్నారు. మేళ్లచెరువు శివాలయం అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. అంతకు ముందు ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్‌, ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు, ఎస్‌ఐ.సురేష్‌ యాదవ్‌, సర్పంచ్‌ శంకర్‌రెడ్డి, భసవయ్య, వెంకటరెడ్డి, ఇమ్రాన్‌ ఖాన్‌, ఈఓ కొండారెడ్డి, రాధాకృష్ణమూర్తి, విష్ణువర్ధన్‌ శర్మ, ధనుంజయ శర్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్‌ పాలనలో దేవాలయాలకు పూర్వవైభవం

హుజూర్‌నగర్‌రూరల్‌ : సీఎం కేసీఆర్‌ పాలనలో దేవాలయాలకు పూర్వవైభవం వచ్చిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోపాలపురంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌, జెడ్పీటీసీ సైదిరెడ్డి, సర్పంచ్‌ నాగసైదయ్య, ఎంపీటీసీ రాజారావు, ఆల య చైర్మన్‌ వెంకటేశ్వరరావు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్‌ దర్గాకు రూ.50 లక్షలు మంజూరు

పాలకవీడు : జాన్‌పహాడ్‌ దర్గా అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి జాన్‌పహాడ్‌ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైదన్న దయతో హుజూర్‌నగర్‌ నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్‌, తహసీల్దార్‌ శ్రీదేవి, బీఆర్‌ఎస్‌ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మలిమంటి దుర్గారావు, పీఏసీఎస్‌ చైర్మన్‌ యరడ్ల సత్యనారాయణరెడ్డి, సైదులు, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటి, కోటిరెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్‌, పీఏసీఎస్‌ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మట్టపల్లి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం

మఠంపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తరామదాసు హరికథను వినిపించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్‌, మట్టపల్లిరావు, సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, విజయలక్ష్మివెంకటరమణ, బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు పిచ్చయ్య, పాలకమండలి సభ్యులు వెంకటనారాయణ, కొండల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కామేశ్వరమ్మ, రామకృష్ణ, శ్రీనివాస్‌, ఎక్స్‌ అఫీషియో సభ్యుడు శ్రీనివాసాచార్యులు, అర్చకులు పాల్గొన్నారు.



మేళ్లచెరువులోని శివాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

శివాలయంలో ప్రత్యేక పూజలు

గరిడేపల్లి : మండల కేంద్రంలో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయంలో గల పార్వతీరామలింగేశ్వరస్వామివారికి పురోహితుల వేద మంత్రోత్సవాల మధ్య పూజలు నిర్వహించారు. శివాలయం కమిటీ చైర్మన్‌ నలజాల రామారావు, గట్టికొప్పుల కృష్ణారెడ్డి, కొలిపాక రాము, మండాది వెంకయ్య, భక్తులు పాల్గొన్నారు.

వైభవోపేతం.. నృసింహుడి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ, చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు వేదమంత్రాలతో విశేషంగా నిర్వహించారు. బుధవారం కృష్ణానది నుంచి బిందె తీర్థం తెచ్చి గర్భాలయంలో గల మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామిఅమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర కుంకుమార్చనలు చేపట్టారు. నిత్య కల్యాణాన్ని ఎదుర్కోళ్లమహోత్సవంతో ప్రారంభించి విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాభంధనం, పంచగవ్యప్రాశన, రుత్విగ్వరణం, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక చైర్మన్‌ చెన్నూరు విజయ్‌కుమార్‌, ఈఓ నవీన్‌, అర్చకులు రా మాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు ఉన్నారు.

మేదర సంఘం మహాసభను విజయవంతం చేయాలి

నేరేడుచర్ల : సిద్దిపేటలో ఈనెల 25న నిర్వహించబోయే మేదర సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని మేదర సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌.యాదగిరి అన్నారు. బుధవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేదర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సభలో చర్చించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మేదర కులస్తులు మహాసభకు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు. సమావేశంలో మేదర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొన మల్లయ్య, కోశాధికారి తిరుపతయ్య, వెంకన్న ఉన్నారు.

రాష్ట్ర సాధనలో జయశంకర్‌ కృషి మరువలేనిది



హుజూర్‌నగర్‌లో జయశంకర్‌ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, నాయకులు



హుజూర్‌నగర్‌లో జయశంకర్‌ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నేరేడుచర్లలో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

హుజూర్‌నగర్‌ : తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్‌ జయశంకర్‌ కృషి మరువలేనిదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్‌ జయశంకర్‌ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అరు దశాబ్దాల తెలంగాణ ప్రజల స్వపరిపాలన కలను నిజం చేసేందుకు విపక్షాల కుట్రలను చిత్తు చేసే ఎత్తులు వేస్తూ ముందుకు నడిచిన వ్యక్తి ప్రొఫెసర్‌ జయశంకర్‌ అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్‌, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్‌ కె.వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్‌ జక్కుల శంభయ్య, సర్పంచ్‌ పి.శంకర్‌రెడ్డి, నాయకులు ప్రదీప్‌గౌడ్‌, లిఖిత్‌, గోపి, సతీష్‌, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌ జయశంకర్‌కు ఘన నివాళి

హుజూర్‌నగర్‌లోని మున్సిపల్‌ కార్యాలయంలో జయశంకర్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్‌ఎస్‌ నాయకుడు గెల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ కోసం జీవితాంతం కృషి చేసిన వ్యక్తి జయశంకర్‌ సార్‌ అని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వి.నాగేశ్వరావు, కె.శ్రీను, ఎ.సతీష్‌, వి.భాస్కర్‌, యడ్ల విజయ్‌, మేనేజర్‌ యాకుబ్‌పాష, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ మెరిగ అశోక్‌, హెల్త్‌ అధికారి రజిత, లతీఫ్‌, మున్సిపల్‌ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ పార్టీ కార్యాలయంలో..

నేరేడుచర్ల : పట్టణంలోని బీఆర్‌ఎస్‌ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షురాలు, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రొఫెసర్‌ జయశంకర్‌ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ జయబాబు, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ శ్రీధర్‌, సైదులు, రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు, ఆదిరెడ్డి, సుందరయ్య, చంద్రయ్య, హరిబాబు, శ్రీను తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యుత్‌ సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం : విద్యుత్‌ సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని విద్యుత్‌ శాఖ డీఈ వెంకటక్రిష్ణయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్‌ శాఖ కార్యాలయంలో నడిగూడెం, మునగాల మండలాలకు చెందిన విద్యుత్‌ శాఖ సిబ్బందికి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరగా వసూలు చేయాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్‌ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్‌ సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏడీ రవికుమార్‌, ఏఈలు సైదా, వికాస్‌, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో ఆలయాల వద్ద బోర్లు ఏర్పాటు

మఠంపల్లి : మండలంలోని చెన్నాయిపాలెంలో ఆంజనేయస్వామి, రామాలయం, ముత్యాలమ్మ, కోటబురుజు, ఎల్లమ్మ దేవాలయాల నిర్మాణ ప్రదేశంలో మాజీ జెడ్పీటీసీ భూక్యా నీలామంజీనాయక్‌ సహకారంతో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేసిన నిధులతో ఐదు తాగునీటి బోర్లు వేయిస్తున్నట్లు స్థానిక సర్పంచ్‌ బానోతు నాగునాయక్‌ తెలిపారు. బుధవారం గ్రామ పెద్దలు, వార్డు సభ్యులతో కలిసి బోర్లు వేసే పనులను ప్రారంభించి మాట్లాడారు. భూక్యా గోవర్ధన్‌నాయక్‌, పున్నానాయక్‌, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు అండగా అసోసియేషన్‌

హుజూర్‌నగర్‌ : పట్టణ పరిధిలోని మాధవరాయినిగూడెంకు చెందిన ఫొటోగ్రాఫర్‌ వెంకటేష్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమై ఆపరేషన్‌ అయింది. దీంతో రాష్ట్ర ఫొటో, వీడియోగ్రాఫర్స్‌ అసోసియేషన్‌ తరఫున రూ.10 వేలు, మండల యూనియన్‌ తరఫున రూ.5 వేల ఆర్థికసాయాన్ని బుధవారం వెంకటేష్‌కు అందజేసి అండగా నిలిచారు.

ఆర్థికసాయం అందజేత

నేరేడుచర్ల : మున్సిపాలిటీకి చెందిన ఆటో డ్రైవర్‌ మాన్యం రమేష్‌ ఇటీవల మృతి చెందాడు. దీంతో బుధవారం బీఆర్‌ఎస్‌ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్‌ వైస్‌ చైర్‌ పర్సన్‌ చల్లా శ్రీలతారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కౌన్సిలర్‌ తాళ్లూరి సాయి, చిత్తలూరి సైదులు, గంట సైదులు, చంద్రయ్య, హరిబాబు, ఇంతియాజ్‌, శేఖర్‌ పాల్గొన్నారు.

బీఎస్పీ మండల ఉపాధ్యక్షుడిగా గోవర్ధన్‌

నేరేడుచర్ల : బీఎస్పీ నేరేడుచర్ల మండల ఉపాధ్యక్షుడిగా లొడంగి గోవర్ధన్‌ యాదవ్‌ నియమితులయ్యారు. ఈమేరకు ఆ పార్టీ జిల్లా కన్వీనర్‌ రాపోలు నవీన్‌కుమార్‌, జిల్లా ఆర్గనైజింగ్‌ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్‌లు బుధవారం నియామకపత్రం అందజేశారు. ఆ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, పట్టణ అధ్యక్షుడు కర్రి సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నాగార్జున తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో సీఎంఆర్‌ఎఫ్‌ లబ్ధిదారులు ఉపేందర్‌రెడ్డికి రూ.42 వేలు, పిచ్చయ్యకు రూ.60 వేల చెక్కులను బుధవారం బీఆర్‌ఎస్‌ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, మున్సిపల్‌ చైర్మన్‌ చందమళ్ల జయబాబులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ నాగండ్ల శ్రీధర్‌, సైదులు, రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు, ఆదిరెడ్డి, సుందరయ్య, చంద్రయ్య, హరిబాబు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మునగాల : మండలంలోని గణపవరంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డీఎంఎఫ్‌టీ నిధులు రూ.పది లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం వైఎస్‌ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, సర్పంచ్‌ కొండపల్లి విజయమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీఎర్రం శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్‌ చందా చంద్రయ్య, మాజీ సర్పంచ్‌ రామనర్సిరెడ్డి, కాంగ్రెస్‌ నాయకులు జానకిరెడ్డి, మట్టయ్యయాదవ్‌, వీరబాబు, నారాయణరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ధూపదీప నైవేద్య పథకానికి ఎంపిక

మఠంపల్లి : మండలంలోని కామంచికుంటతండాలో గల శ్రీఆంజనేయస్వామి దేవాలయం స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో ధూపదీప నైవేద్య పథకానికి ఎంపిక అయిందని సర్పంచ్‌ దారావత్‌ సునీతాలాలూనాయక్‌, ఆలయ కమిటీ చైర్మన్‌ దారావత్‌ సైదులునాయక్‌లు తెలిపారు. బుధవారం మేళ్లచెరువులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. వారివెంట ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులున్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



నేరేడుచర్లలో యోగా ఆసనాలు వేస్తున్న లయన్స్‌ క్లబ్‌ సభ్యులు



కోదాడఅర్బన్‌ : పీస్‌ వాక్‌ చేస్తున్న బ్రహ్మకుమారీస్‌ సభ్యులు



చిలుకూరు : ఆచార్యులగూడెంలో యోగా చేస్తున్న ఉపాధి హామీ అధికారులు, కూలీలు

కోదాడఅర్బన్‌ : కోదాడ పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్‌ ఆధ్వర్యంలో పీస్‌ వాక్‌ నిర్వహించారు. అనంతరం బ్రహ్మకుమారీస్‌ విశ్వవిద్యాలయం టీచర్‌ ధనలక్ష్మి మాట్లాడారు. యోగా చేయడంతో మానసిక శాంతి, సంతోషమైన జీవితం గడపగలమని తెలిపారు. అలాగే ఎస్‌ఆర్‌ఎం పాఠశాలలో నిర్వహించిన యోగా దినోత్సవంలో విద్యార్థులు ఎస్‌ఆర్‌ఎం, యోగా అక్షరాల ఆకృతిలో కూర్చున్నారు. భవానీనగర్‌లో సీతారామ యోగా గ్రూప్‌ ఆధ్వర్యంలో యోగా గురువు వేనేపల్లి ప్రసాదరావు దంపతులను సన్మానించారు. బీజేపీ పట్టణ ఇన్‌చార్జ్‌ సాతులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. బ్రహ్మకుమారీస్‌ సంస్థ సభ్యులు, ఎస్‌ఆర్‌ఎం పాఠశాల కరస్పాండెంట్‌ కేశినేని శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీతారామ యోగా గ్రూప్‌ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చిలుకూరు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ అధికారులు ఉపాధి హామీ పనుల వద్ద యోగా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో యోగా చేయించారు. కార్యక్రమంలో ఏపీఎం నిర్మల, ఈసీ మాధవి, టీఏలు స్రవంతి, గిరి ప్రసాద్‌, కూలీలు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల మోడల్‌ స్కూల్‌తో పాటు రత్నవరం, వల్లాపురంలోని శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయం వద్ద బుధవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు యోగా ఆసనాలు ప్రదర్శించి, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మోడల్‌ స్కూల్‌ ప్రిన్సిపాల్‌ ఎస్‌కె.షరీఫ్‌, వల్లాపురంలో బీజేపీ నాయకురాలు బండారు శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం హుజూర్‌ నగర్‌లోని పెరల్స్‌ ఇన్ఫినిటీ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు వేశారు. పాఠశాల ఎస్‌ఓ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని హుజూర్‌నగర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు ధ్యానం, ప్రాణాయామం, వజ్రాసనం, పద్మాసనం, తదితర యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌ వేముల శేఖర్‌రెడ్డి, రూరల్‌ అధ్యక్షుడు కె.కోటిరెడ్డి, నాయకులు ఎం.చంద్రారెడ్డి, డి.రామరాజు, జి.గోపి, ఉమామహేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో బుధవారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలతో పాటు ఉపాధి హామీ పనుల వద్ద ఫీల్డ్‌ అసిస్టెంట్లు యోగా దినోత్సవం నిర్వహించారు. ఫీల్డ్‌ అసిస్టెంట్లు, అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేడుచర్లలో లయన్స్‌క్లబ్‌ ఆఫ్‌ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2కే రన్‌ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి అనంతరం యోగా ఆసనాలు వేశారు. యోగా శిక్షకులు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి యోగా గురించి వివరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌ డిస్ట్రిక్‌ చైర్మన్‌ బట్టు మధు, అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, వాసవీ, వనితా క్లబ్‌ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్‌, వీరపల్లి శ్రీలత, మాజీ సర్పంచ్‌ సత్యనారాయణరెడ్డి, శ్రీరాంరెడ్డి, శ్రీధర్‌, క్రాంతికుమార్‌, శ్రీనివాస్‌రావు, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

మఠంపల్లి : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బక్కమంతులగూడెం, యాతవాకిల్ల, చౌటపల్లి, రఘునాథపాలెం, తదితర గ్రామాలలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, సర్పంచ్‌లు విజయకుమారివెంకటరెడ్డి, లక్ష్మీనరసింహరాజు, కృష్ణవేణినరేష్‌, పఠాన్‌జానిబీ, ఎంపీటీసీ నాగిరెడ్డి, పఠాన్‌హఫీజ్‌ఖాన్‌, కార్యదర్శి వెంకటేశ్వర్లు, హెల్త్‌ అసిస్టెంట్‌ నిర్మల, ఆశ వలంటీర్లు తదితరులున్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సీఎం కేసీఆర్‌

గరిడేపల్లి : దశాబ్ది ఉత్సవాల పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్‌ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్‌ రాపోలు నవీన్‌కుమార్‌ ఆరోపించారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు కేసీఆర్‌ కుటుంబంలో బంధీగా మారిందన్నారు. కేసీఆర్‌ ఈ తొమ్మిది ఏళ్లల్లో సాధించింది ఏమి లేదన్నారు. తెలంగాణ మారాలంటే బహుజనులకు రాజ్యాధికారం రావాల్సిందేనన్నారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్‌ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్‌, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, అమరవరపు వెంకటేశ్వర్లు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం : మోడల్‌ స్కూల్‌ వసతి గృహాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఐఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్‌ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని కరివిరల మోడల్‌ స్కూల్‌ ఎదుట సిబ్బందితో కలిసి నిరసన తెలిపి మాట్లాడారు. సిబ్బందికి వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో మౌనిక, కళావతి, ఈశ్వరమ్మ, రాములమ్మ, మంగమ్మ, సుందరయ్య పాల్గొన్నారు.

మునగాల : రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ మోడల్‌ స్కూళ్లలోని వసతి గృహాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్‌ డిమాండ్‌ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్‌ స్కూల్‌ ఎదుట సిబ్బందితో కలిసి నిరసన తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది విజయలక్ష్మి, నాగరాణి, వై.అలివేణి, దాసరి చిన్ని, ఎల్‌.సంపూర్ణ, ఈశ్వరి, సుజాత, సుందరయ్య పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం చేయాలి

అనంతగిరి : ప్రస్తుత వానకాలం సీజన్‌ నుంచి రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని ప్రకృతి వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య అన్నారు. మండల పరిధిలోని చనుపల్లి, పాలారం, పాలారంతండా, కిష్టాపురం గ్రామాలలో బుధవారం రైతు చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటలకు రసాయనాలు, ఎరువులు ఉపయోగిస్తుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు పేర్కొన్నారు. భూసారం పెంపుదల కోసం సేంద్రియ ఎరువులైన పశువుల పెంట, జీలుగ, పిల్లి పెసర, జనుము, చల్లుకోవాలని సూచించారు. అంతేకాక రైతులు జీవామృతం, ఘన జీవామృతం, తయారీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పంటలపై ఆశించే చీడపీడల నివారణకు ద్రావణాల తయారీ విధానంపై అవగాహన కల్పించారు. రైతులు యేలేటి వెంకటేశ్వరరెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భధారణతో మేలైన లేగదూడలు

కోదాడరూరల్‌ : మేలైన లేగదూడల పెంపకంతో అధిక పాల దిగుబడి సాధించవచ్చని జిల్లా పశుగణాంక అభివృద్ధి సంస్థ ఈఓ డాక్టర్‌ శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం మండల పరిధిలోని దోరకుంటలో నిర్వహించిన దూడల ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. కృత్రిమ గర్భధారణతో మేలైన దూడలను పొందవచ్చని తెలిపారు. దూడలకు నట్టాల నివారణ మందులు తాగించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్‌ నాగేంద్రబాబు, డాక్టర్లు వీరారెడ్డి, సురేంద్ర, వీఎల్‌ఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ ఆంధ్రజ్యోతి, పీఏసీఎస్‌ చైర్మన్‌ రమేష్‌, పాడి రైతులు ఉన్నారు.

రుణమాఫీని అమలు చేయాలి

హుజూర్‌నగర్‌ : తెలంగాణ ప్రభుత్వం రైతుల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్‌ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని గోవిందపురంలో ఆ సంఘం సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎం.నరసయ్య, గుండు వెంకటేశ్వర్లు, జె.వెంకన్న, కె.నర్సిరెడ్డి పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని వినతి

నడిగూడెం : ఖరీఫ్‌ సీజన్‌ ఆరంభమైందున రైతులకు రూ.లక్ష రుణ మాఫీని అమలు చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం తహసీల్దార్‌ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు, రేఖ తిరపయ్య, వెంకటనారాయణ, పిచ్చయ్య, వెంకన్న, జగన్‌మోహన్‌, వెంకట్‌, తదితరులు పాల్గొన్నారు.

మహాసభ కరపత్రం ఆవిష్కరణ

మునగాల : సూర్యాపేటలో ఈ నెల 24న నిర్వహించబోయే ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్‌) సూర్యాపేట జిల్లా 8వ మహాసభను జయప్రదం చేయాలని పీవైఎల్‌ డివిజన్‌ అధ్యక్ష, కార్యదర్శులు అనంతరామయ్య, సుందరయ్యలు కోరారు. బుధవారం మండల కేంద్రంలో మహాసభ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన డివిజన్‌ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో డివిజన్‌ సహాయ కార్యదర్శి పొన్నం బ్రహ్మం, కోశాధికారి వి.నరేష్‌, సభ్యులు కార్తీక్‌, నాగరాజు, కుమార్‌ పాల్గొన్నారు.